సూర్య
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,3 ఫిబ్రవరి 2024




# మౌలిక వసతుల కల్పనకు కృషి

**– మూడు కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అంకంపాలెం గ్రామంలో రూ.3 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని అంకంపాలెం, ర్యాలీ, నార్కెడిమిల్లి, కట్టుంగ తదితర గ్రామాల్లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య లేకుండా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకున్నామని, దీంతో లో వోల్టేజ్ సమస్య తీరుతుంది అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ఇందుకు నిదర్శనం రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలే అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గారపాటి అబ్బుల చౌదరి, సీనియర్ నాయకులు గంగారాం చౌదరి, విద్యుత్ ఎస్ఈ టీ.వీ.ఎస్.ఎన్.మూర్తి, ఈఈ ఎం.రవికుమార్, ఏడి ఏ.శ్రీనివాస్, ఏఈ బాపిరాజు, సబ్ ఇంజనీర్ నాగరాజు, ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జడ్పిటిసి బోనం సాయిబాబా, రాష్ట్ర ఔట్సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, సర్పంచులు పాల నాగేశ్వరరావు, కరుటూరి బ్రహ్మాజీ, గాదిరాజు రామకృష్ణంరాజు, ముదునూరు గణపతిరాజు, పరిపాలన అధికారి సురేందర్ రెడ్డి, ఈవోపిఆర్డి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ పెత్తనంపై...

# దేవాదాయశాఖలో తిరుగుబాటు

- ఆర్‌జెసిగా కుడా విసి సుబ్బరావు నియామకం
- నిలిపుదల చేసి, పునరాలోచన చేయ్యాలని దేవాదాయశాఖ ఉద్యోగుల ఐక్యత నినాదం
- ఇప్పటికే న్యాయస్థానంలో రెవెన్యూ పెత్తనంపై బ్రేకులు
- రెవెన్యూ ఉద్యోగులు దేవాదాయశాఖలో ఎలా పనిచేయగలరు

: గతంలో స్వరూపానంద

**అనుభవపూర్వకంగా నలిగితేనే నొప్పి తెలుస్తుంది అనే సూక్తికి దేవాదాయశాఖ ఉద్యోగులు సరిగ్గా సరిపోతారు...వారిలో వారికి పడక కోర్టులో కేసులు పడడంతో ప్రమోషన్స్ రాక రెవెన్యూ శాఖ నుంచి వచ్చినవారి పెత్తనంలో ఇటు దేవుడు అటు సొంత శాఖ ఉద్యోగులు నలిగిపోయారు. దీంతో మొదటిసారి దేవాదాయశాఖ అధికారుల్లో ఐకమత్యం కనబడింది. కీలక పోస్టులు రెవెన్యూశాఖ అధికారులకు అప్పగించడంపై తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. ఈ వివాదంలో మంచి అధికారిగా రెవెన్యూలో పేరు తెచ్చుకున్న సుబ్బారావు చిక్కుకున్నారు..ఏది ఏమైనా తమ హక్కులకై ఎంతటి పోరాటానికైనా సిద్ధం అంటున్న దేవాదాయశాఖ ఉద్యోగులపై పరిశీలనాత్మక కధనం...**




**కాకినాడ, మేజర్‌న్యూస్ ప్రతినిధి :**

మొదటిసారిగాదేవాదాయశాఖఅధికారులలో ఐకమత్యం కనబడింది. ఈ శాఖకు ఇవ్వాల్సిన కీలకమైన పోస్టులు రెవెన్యూ అధికారులకు అప్పగిస్తున్నారు.దీంతోదేవాదాయఅధికారులు తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. ఇది ఆశాఖలో ఒక చరిత్రగా చెప్పాలి. దేవాదాయశాఖలోని అసిస్టెంట్ కమిషనర్, జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్, జాయింట్ కమిషనర్, అదనపు కమిషనర్ పోస్టులన్నీ ఈ శాఖకు చెందినవారికి ఇవ్వాలి. అదే విధంగా ఆలయాలలో ఈవోలు కూడా ఈ శాఖ వారివే. అయితే గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ ఈవో పోస్టులు డిప్యూటీ కలెక్టర్లకు ఇస్తున్నారు. దీనిని అప్పట్లోనే విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానంద వ్యతిరేకించారు కూడా. దేవాదాయశాఖ అధికారులకే ఇవ్వాలని ఆయన గత తెలుగుదేశం ప్రభుత్వంలో డిమాండ్ చేశారు. దీనిపై కొందరు కోర్టుకు వెళ్లారు. డిప్యూటీ కలెక్టర్ మొదలు జాయింట్ కమిషనర్ వరకు ఏఓ పోస్టులు తమకే ఇవ్వాలని కోరారు. అలాగే జాయింట్ కమిషనర్, ఈఓ లు ఉండాల్సిన చోట రెవెన్యూకు చెందిన డిప్యూటీ కలెక్టర్‌లు అర్హులు కాదని కోర్టుకు వెళ్లడంతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను నియమించే వారు. అనంతరం రెవెన్యూ శాఖ సొంత శాఖ కావడంతో వారు ప్రత్యేక జీవో తెచ్చుకున్నారు. డిప్యూటీ కలెక్టర్లను కూడా ఆలయ ఈవోలుగా జాయింట్ కమిషనర్ హోదా ఉన్న ఆలయాలకు నియమించవచ్చని ఈ జీవో సారాంశం.ఇదిలా ఉండే తాజాగా దేవాదాయశాఖలో పదోన్నతులు వచ్చాయి.10 జాయింట్ కమిషనర్లు, 26 డిప్యూటీ కమిషనర్లు, 24 అసిస్టెంట్ కమిషనర్ల పదోన్నతులు ఒకే చేశారు. సీనియార్టీ ప్రాతిపదికన జాబితా సిద్ధమైంది. అయితే ఇందులో కొందరు హైకోర్టుకు వెళ్ళగా కోర్టు కూడావారిఅభ్యంతరాలు తిరస్కరించింది.

కమిషనర్ పూర్తిస్థాయిలో పరిశీలన చేసి ఇవ్వాలని, ఈ నేపథ్యంలో తమకు దక్కవలసిన జాయింట్ కమిషనర్ పోస్టులు కూడా రెవెన్యూ శాఖకు ఇస్తున్నారంటూ దేవాదాయ శాఖలో తిరుగుబాటు మొదలైంది.గతంలో రామచంద్రపురం ఆర్డిఓగా, కుడా వైస్ చైర్మన్‌గా పనిచేసిన




సుబ్బారావును తాజా బదిలీలలో దేవాదాయశాఖ రాజమండ్రి జాయింట్ కమిషనర్‌గా నియమించారు. వాస్తవానికి ఆయనకు కూడా ఆ పోస్టులో చేరడం ఇష్టం లేదు. కుడాలో ఉంటూ సెలవుపై వెళ్ళిన నేపథ్యంలో ఆయనను జాయింట్ కమిషనర్ గా నియమించారు. ఈ నేపథ్యంలో, జాయింట్ కమిషనర్ పోస్ట్ పూర్తిగా దేవాదాయ శాఖదే, పైగా పదోన్నతులు వచ్చి పోస్టింగుల కోసం ఎదురు చూస్తున్నాం, ఇలాంటి నేపథ్యంలో తమ పోస్టులు రెవెన్యూ శాఖకు ఇస్తున్నారంటూ ఏలూరు అసిస్టెంట్ కమిషనర్ తిరుగుబాటు జెండా ఎగరవేశారు. అసిస్టెంట్ కమిషనర్ రంగారావు ఈ విధానం అమలు చేస్తే తాను రాజీనామా చేస్తా, కోర్టులో తేల్చుకుంటానంటూ సవాల్ విసిరారు. ఇది ప్రభుత్వానికి చేరింది. ఇదే సమయంలో ఆ శాఖలో పనిచేస్తున్న 50 మంది అధికారులు తమ శాఖకు చెందిన డిప్యూటీ కమిషనర్, జాయింట్ కమిషనర్ పోస్ట్‌లు తమకే ఇవ్వాలి, అదే విధంగా తమ ప్రమోషన్లకు అనుకూలంగా ఆలయ ఈఓ పోస్టులు కూడా తమకే ఇవ్వాలని సంతకాలు చేసి ప్రభుత్వానికి పంపారు.

తాజా జాయింట్ కమిషనర్‌తోపాటు కొన్ని దేవాలయాలలో డిప్యూటీ కలెక్టర్లు ఈవోలుగా వ్యవహరిస్తున్నారు. దీంతో తమ పదోన్నతులు తేల్చిన తర్వాత మిగిలిన పోస్టులు మాత్రమే రెవెన్యూ శాఖకు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తూ సంతకాల ఉద్యమం చేబట్టారు. అవసరమైతే పెన్ డౌన్ సమ్మె చేస్తామని అసిస్టెంట్ కమిషనర్ రంగారావు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రెవెన్యూకు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారి ముత్యాలరాజు అధికారులతో సమావేశమయ్యారు. పూర్తి వివరాలు తీసుకున్నారు. దీంతో జాయింట్ కమిషనర్ పోస్ట్ తిరిగి దేవాదాయశాఖకే ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఆ శాఖ వర్గాలు వెల్లడించాయి. దేవాదాయశాఖ రాజమండ్రి జాయింట్ కమిషనర్ గా పనిచేస్తున్న ఆ శాఖకు చెందిన సురేష్ బాబు గత నెల 31న పదవీ విరమణ చేసారు. ఆయన స్థానంలో ఇన్చార్జిగా కాకినాడ డిప్యూటీ కమిషనర్ విజయరాజును నియమించారు. ఇంతలోనే రెవెన్యూకు ఆ పోస్టు కేటాయిస్తూ జిఓ వచ్చింది. విజయరాజు జాయింట్ కమిషనర్ పదోన్నతిలో ఉన్నారు. ఈయనతోపాటు మరో ఇద్దరు పదోన్నతిలో ఉన్నారు. వీరుకాక మరో ఏడుగురికి పోస్టులు ఆర్‌జెసి ఇవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ తిరిగి బదిలీ ఉత్తర్వులు వెనక్కి తీసుకుంటుందా? దేవాదాయ శాఖ అధికారుల పోస్టులు వారికే ఇస్తుందా అన్న చర్చ ప్రారంభమైంది.

## వినియోగదారుల రక్షణ చట్టం ప్రయోజనాలు విస్తృతం చేయాలి

**– జె.సి. ప్రవీణ్ ఆదిత్యకు గణపతి చిత్రపటంతో అభినందనలు తెలిపిన పౌర సంఘం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లా జాయింట్ కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ ఆదిత్య కు కాకినాడ పౌర సంక్షేమసంఘం గణపతి చిత్రపటాన్ని బహూకరించి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపింది. తమిళనాడు నుండి 2016 లో ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ 79 ర్యాంకు సాధించిన ప్రవీణ్ గతంలో రంపచోడవరం ఐటిడిఎ అధికారిగా, పోలవరం ప్రాజెక్ట్ అధికారిగా పనిచేసి సమర్థవంతమైన అధికారిగా మంచి గుర్తింపుతో కాకినాడ జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. వినియోగదారుల రక్షణ చట్టం ప్రయోజనాలు ప్రజలకు చేరువయ్యే సేవలు అందించాలని కోరారు. చట్టం ప్రయోజనాల కొరకు జిల్లా నగర పట్టణ మండల గ్రామ సచివాలయం స్థాయిల్లో విస్తృతంగా వినియోగదారుల సంఘాల ఏర్పాటును ప్రోత్సహించాలని పౌరసంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు విజ్ఞప్తి చేశారు. 1986 డిసెంబర్ 24 న రాష్ట్రపతి ఆమోదంతో ఏర్పడిన వినియోగదారుల చట్టం ద్వారా సంఘాల ఏర్పాటుతో గుర్తింపుకు ఆర్థిక స్వప్రయోజనాలకు ప్రాకులాడకుండా అవిశ్రాంతంగా విశేష సేవలందించి దివంగతులైన పిఎస్ఆర్‌కె తిమ్మాజీరావు హేజీబు సత్యనారాయణ పేరిట ఏటా ఉత్తమ సేవకులకు పౌరసంఘం అవార్డులు ఇచ్చి సత్కరిస్తామని పేర్కొన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం ప్రయోజనాలు పెంపొందించే ప్రతి అంశానికి తోడ్పాటు వుంటుందని జెసి పేర్కొన్నారు. పౌర సంఘం ఉచిత న్యాయవేదిక ప్రతినిధి, సీనియర్ న్యాయవాది అడపా అచ్యుత్, భారత్ దివ్యాంగ పార్టీ కన్వీనర్ పోలాబత్తిన శ్రీనివాసరావు, చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం నాయకులు మడ్డు బాబ్జీ, సరగడ రాంబాబు, వివేకా అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు పెంకె నూకరాజు పాల్గొన్నారు.

## 'ఇజ్జలూరు' గిరిజనులకు మరోచోట పునరావాసం

**– ఐటీడీఏ పీవో, డిఎఫ్ఓ గ్రామంలో రాత్రి మకాం**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పాపికొండల నేషనల్ పార్కు పరిధిలోని అటవీ ప్రాంతంలో ఉన్న ఇజ్జలూరు గిరిజనులకు మరోచోట పునరావాసం ఏర్పాటు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే తెలిపారు. మారేడుమిల్లి మండలం ఇజ్జులూరు గ్రామంలోని గిరిజనులు ప్రధాన రహదారికి దగ్గరలో ఉన్న ప్రాంతంలో ఇళ్లు నిర్మిస్తే తమ గ్రామాన్ని ఖాళీ చేస్తామని అధికారులకు తెలిపారు. మారుమూల గిరిజన గ్రామమైన ఇజ్జలూరు నుండి బయటకు రావడం జరుగుతుందని 12 కుటుంబాలకు చెందిన గిరిజనులు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి దరఖాస్తు సమర్పించడం జరిగింది. ఈ వినతిపై ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్పందించారు. గురువారం రాత్రి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్, డిఎఫ్ఓ జి.నరేంద్రియన్ తో కలిసి ఇజ్జులూరు గ్రామంలో పర్యటించారు. అదే గ్రామంలో రాత్రి బస చేసి అక్కడ ఉన్న 12 కుటుంబాలకు సంబంధించిన గిరిజనులు సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ పాపికొండల నేషనల్ పార్కు పరిధిలోని అటవీ ప్రాంతంలో ఇజ్జలూరు గ్రామం ఉన్నందున ఈ గ్రామానికి సంబంధించిన 12 కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇచ్చి గృహాలు నిర్మించడం జరుగుతుందన్నారు. అటవీశాఖ నిబంధనలు ప్రకారం గిరిజనులకు కొంత నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గిరిజనులు వ్యవసాయం చేసుకునే విధంగా భూమి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇజ్జలూరు గ్రామం పరిధిలోని 12 గిరిజన కుటుంబాలకు సహాయ సహకారాలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

## సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

**– కమిషనర్, ఈఆర్వో వెంకటరావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రానున్న ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్వో,నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు పేర్కొన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం సెక్టోరల్ అధికారులతో ఈఆర్వో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహ ణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయడం, అవసరాలను గుర్తించడం, సదుపాయాలు కల్పించడంలో మరింత క్రియాశీలకంగా పనిచేయాలని సూచిం చారు. ఆయా సెక్టోరల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్‌స్టే షన్లలో వాస్తవ పరిస్థితిని స్వయంగా పరిశీలించి అక్కడ సదుపాయాల కొరత ఉంటే తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశిం చారు. సమావేశంలో ఈవీఎం, వీవీప్యాడ్‌ల పనితీరు, మాక్‌పోల్ నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ వంటి అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో పలువురు సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే కుంభాభిషేకం రేవు అభివృద్ధి



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ కుంభాభిషేకం మా హక్కు అన్న దుమ్ములపేట వాసులకోసం జనసేనపార్టీ యుద్ధం చేయబోతోంది అంటూ, జనసేనపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కట్టిన గోడని తీసేసి వీరందరికీ ఇక్కడ రేవు అభివృద్ధి చేస్తామని ముత్తా శశిధర్ అన్నారు. కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ్ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో దుమ్ములపేట ప్రాంతంలో గంధ నూకరాజు ఆధ్వర్యంలో కాకినాడ సిటిలో వై.సి.పి. భూదందాపై యుద్ధానికి మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ అనాదిగా ఈ కుంభాభిషేకం ప్రాంతం స్థానిక మత్స్యకారులకు కేంద్రంగా ఉందనీ, అలాంటి ప్రాంతాన్ని స్థానికుల అభిప్రాయాలకు భిన్నంగా ప్రజాప్రతినిధులు వ్యవహరించడం అంటే ఒకరకంగా వారి గొంతు కోయడమే అన్నారు. ద్వారంపూడిని నేను ఒకటే ప్రశ్నిస్తున్నా ఈ అయిదు సంవత్సరాలలో మీరు చేసిన దోపిడీలకి ప్రత్యక్ష సాక్ష్యమే నేడు ఈకుంభాభిషేకంరేవుఅన్నారు.ఆనాడు ముఖ్యమంత్రి గా ఉన్న రాజశేఖర్ రెడ్డి శంఖుస్థాపనలు చేసిన స్థలాన్ని కూడా పోర్టుకిఅందచేసిన మనిషివి నువ్వు అన్నారు. దుమ్ములపేటవాసులని మోసం చేసిన మనిషిగా చరిత్రలో నిలిచిపోతావన్నారు. సుమారు 500 కోట్లతో టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించావే మరి దుమ్ములపేటలో ఉన్నవారికి కూడా ఇప్పించవచ్చుగా, ఇక్కడున్న వాళ్ళని కొమరిగిరికి పంపించేస్తున్నారు మరి అదే టి.డి.ఆర్. బాండ్లు వీళ్ళకీ ఇప్పించాలిగా అని ప్రశ్నించారు. అలాగే కాకినాడ కుంభాభిషేకం మా హక్కు అన్న దుమ్ములపేట వాసులకోసం జనసేనపార్టీ యుద్ధం చేయబోతోంది అంటూ, జనసేనపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కట్టిన గోడని తీసేసి వీరందరికీ ఇక్కడ రేవు అభివృద్ధి చేస్తామన్నారు. కాకినాడలోనే అతిగొప్ప ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేసి అభివృద్ధి చేసే విధంగా జనసేనపార్టీ బాధ్యత తీసుకుంటాదన్నారు. పవన్ కళ్యాణ్ లోగడ ఏటిమొగలో పర్యటిస్తున్నప్పుడు మత్స్యకారుల అభివృద్ధికి బాధ్యత తీసుకుంటా అని చెప్పడం జరిగిందనీ ఈవేళ దుమ్ములపేట వాసులకు ఒక్కటే చెపుతున్నాం ద్వారంపూడి కాలరాసిన మీహక్కుల్ని మీకు తిరిగి జనసేనపార్టీ ఇస్తాదన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ, జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ, సిటి ఆర్గనైజింగ్ శెక్రటరీ మడ్డు విజయ్, జనసేన నాయకులు మోస ఏసేబ్,దాసరి వీరబాబు, కొండు దుర్గాప్రసాద్, మారుపిల్లి సతీష్, కోమటి దుర్గాప్రసాద్, దాసరి ఎల్లాజీ, మారుపిల్లి చిన్నా తదితరులు పాల్గొన్నారు.







# సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలి

- **జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా**
- **జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు నూతన అధికారులు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా కాకినాడ జిల్లాకు నియమించిన అధికారులు తమ శాఖలకునిర్దేశించిన లక్ష్యాలమేరకు సమర్థ వంతంగా బాధ్యత లు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా అన్నారు.శుక్రవారం కలెక్టరేట్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పలువురు జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య,ఇన్చార్జిడిఆర్వో,డీఆర్డీఏపీడీ కె.శ్రీరమణిలనుమర్యాదపూర్వకంగాకలిసిపుష్పగుచ్చాలు అందించారు.

**జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన అధికారుల వివరాలు :** పార్వతీపురం మన్యం జిల్లారెవిన్యూ అధికారిగా(డీఆర్వో) పనిచేస్తున్న జె.వెంకటరావు కాకినాడ నగరపాలక సంస్థకమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. పల్నాడు జిల్లా పులిచింతల ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తు న్న ఏ.శ్రీరామ చంద్రమూర్తి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణ (సీఈవో) అధికారులుగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ పీఏస్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న పి.కృష్ణమూర్తి కుడా వీసీ,ఎండీగాబాధ్యతలు స్వీకరించారు. విశాఖ పట్నం జిల్లా సింహాచలం ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కె.వి.రామలక్ష్మి,కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (కెఎస్ఈజెడ్) ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# అంబేద్కర్ ఎస్సీ హాస్టల్ అభివృద్ధికి కృషి

**- సొంతనిధులతో ఒక గదిని నిర్మిస్తా - ఎమ్మెల్యే ద్వారంపూడి హామీ**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ బాలాజీచెరువు సెంటర్ సమీపంలోని అంబేద్కర్ ఎస్సీ వసతిగృహం (డిగ్రీ విద్యార్థులు) అభివృద్ధికి అన్నివిధాలా తోడ్పాటును అందిస్తానని సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన హాస్టల్స్‌ను సందర్శించారు. దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగితోపాటు ఎంతోమంది ప్రముఖులు ఇక్కడి హాస్టల్‌లో చదివి ఉన్నత స్థాయికి ఎదిగారని, అటువంటి చరిత్ర కలిగిన వసతి గృహం మరింత అభివృద్ధి జరిగేలా సహకరిస్తానన్నారు. ఇప్పటికే ఎంపీ నిధులతోపాటు ఎమ్మెల్యే అభివృద్ధి నిధులను కూడా వెచ్చించిఅభివృద్ధిచేసేందుకు సంకల్పిం చామన్నారు. శిథిలావస్థకు చేరిన గదులను పునఃనిర్మించడంతోపాటు ఆధునిక హంగులతో డైనింగ్‌హాల్ నిర్మాణం కూడా చేపట్టామన్నారు. ప్రభుత్వ నిధులతోపాటు కొంతమంది దాతల సహకారాన్ని కూడా తీసుకుని అత్యంత అధునాతనంగా వసతి గృహాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. హాస్టల్‌లో ఒక గదిని సకల సౌకర్యాలతో సొంత ఖర్చులతో నిర్మిస్తానని ఎమ్మెల్యే ద్వారంపూడి హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో కనీసం మూడు అంతస్తుల్లో భవనం రూపుదిద్దుకునేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్ఆర్‌సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎస్సీ నాయకులు పిల్లి రామారావు, కింగ్ కుమార్‌బాబు, రామేశ్వరరావు, విజయ్‌శేఖర్, పలువురు దళిత నేతలు ఉన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శనివారం
3 ఫిబ్రవరి 2024


## బాత్రూం క్లీనింగ్ పౌడర్‌తో విద్యార్థులకు అస్వస్థత



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** బాత్రూం క్లీనింగ్‌కు వాడే పౌడర్ ప్రమాదవశాత్తు సేవించి ఐదుగురు విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన శుక్రవారం రంపచోడవరంలో జరిగింది. రంపచోడవరం విశ్వ హిందూ పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో శుక్రవారం మధ్యాహ్నం భోజనాలు చేసే సమయంలో ఈ సంఘటన జరిగింది. క్లీనింగ్ పౌడర్ తిని ఒకటో తరగతి చదువుతున్న ఐదుగురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. వారిలో పరిస్థితి ప్రమాదకరంగా ఉన్న ఇద్దరు పిల్లలను మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పిల్లలందరూ కోలుకుంటున్నారని పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

## హృదయకృష్ణ మరణం బాధాకరం



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** మండలం సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకుడు, తొత్తరముడి హృదయకృష్ణ ఆకస్మిక మరణం బాధాకరమని ఎమ్మార్పీఎస్ నాయకుకు అన్నారు. ఆయన మరణం మండల ఎమ్మార్పీఎస్ కు తీరనిలోటని నాయకులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, దండోరా జెండా కప్పి, ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేసారు. సంతాపం తెలిపినవారిలో శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్, బీజేపీ, టిడిపి, వైసిపి, జనసేన పార్టీల ఎమ్మార్పీఎస్ కు చెందిన సీనియర్ మాదిగ నాయకులైన కొల్లి సూర్యారావు, నేదునూరి వీర్రాజు, యార్లగడ్డ సత్తిబాబు, తెన్నేటి కిషోర్, ఆకుమర్తి ఆశీర్వాదం, భాస్కరరావు, ఉందుర్తి నాగబాబు, ఆనందబాబు, గంపల సత్యప్రసాద్, మల్లవరపు సత్తిబాబు, పెదపూడి శ్రీనివాస్, మంద రాజేష్, బొమ్మి బాలరాజు, నేదునూరి పెద్దిరాజు, వెంకటరమణ, ఏసుబాబు, తొత్తరమూడి గోవింద్, కముజు స్వామి తదితర కోనసీమ ఎమ్మార్పీఎస్ నాయకులతోబాటు మాజీ జెడ్పీటీసీలు అరిగెల బలరామమూర్తి, బొంతు పెదబాబు, మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు, మండల ప్రముఖులు నివాళులర్పించారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్

**- ప్రజలకు నాణ్యమైన సేవలే ప్రధాన లక్ష్యం**

**- విలేకర్లతో కమిషనర్ జె.వెంకటరావు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా జె.వెంకటరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత కమిషనర్ సి.హెచ్. నాగనరసింహారావు నుంచి ఉదయం 10 గంటలకు బాధ్యతలు తీసుకుని విధుల్లో చేరారు. పార్వతీపురం మన్యం జిల్లా డిఆర్వోగా పనిచేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. తొలుత ఆయన బాలాత్రిపురసుందరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు.


అనంతరం కార్పొరేషన్ కార్యాలయానికి విచ్చేసి విధుల్లో చేరిన ఆయనను ప్రస్తుతకమిషనర్ సి.హెచ్. నాగనరసింహారావు, వివిధ విభాగాధిపతులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. నాణ్యమైన సేవలే లక్ష్యం..ప్రజలకు అవసరమైన మౌళికసదుపాయాల కల్పనతోపాటు, నాణ్యమైన సేవలు అందించడమే





ప్రధాన లక్ష్యమని నగరపాలక సంస్థ నూతన కమిషనర్ జె.వెంకటారావు పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరంఆయన విలేకర్లతో మాట్లాడుతూ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. త్వరలోనే ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తనపై మరింత ప్రధాన బాధ్యత ఉందన్నారు. ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా జరిగేలా కృషి చేస్తానన్నారు .కమిషనర్ కలిసిన వారిలో ఎస్ఈ సత్యకుమారి, కార్యదర్శి ఎం.ఏసు బాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, మేనేజర్ కర్రి సత్య నారాయణ, స్మార్ట్‌సిటీ ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్‌వో డాక్టర్ పృధ్వీచరణ్, ఏసీపీ నాగశాస్త్రులు, ఈఈ మాధవి, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, ఉద్యాన సహాయ సంచాలకులు టి.వి.శిరిల్, ఏవో శిరీష్, మెప్మా సిటీమిషన్ మేనేజర్ దేగల వెంకటరాజు, పలువురు డిఈలు, ఏఈలు, వివిధ విభాగాధిపతులు, సూపరింటెండెంట్లు ఉన్నారు.

## ఆత్రేయపురం ఎంపీడీవోగా వెంకటేశ్వరరావు బాధ్యతల స్వీకరణ



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** ఆత్రేయపురం ఎంపీడీవోగా ఎస్.వెంకటే శ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పాలకొల్లు నుండి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు పనిచేసిన ఎంపీడీవో నాతి బుజ్జి చాగల్లు మండలంకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా వెంకటే శ్వరరావు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈయనను కార్యదర్శులు, సిబ్బంది, సచివాలయఉద్యోగులుకలిసి అభినందనలు తెలియజేశారు.

## ఈ నెల 5న వికాస కార్యాలయంలో జాబ్‌మేళా

**కాకినాడ, మేజర్ న్యూస్ :** "వికాస" కార్యాలయంలో ఈ నెల 05వ తేదీ సోమవారం "జాబ్‌మేళా" నిర్వహిస్తున్నారు. ఈ జాబ్‌మేళాలో వరుణ్ మోటార్స్ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్, టెక్నిషియన్, డ్రైవర్స్, బజాజ్ కెపిటల్ కంపెనీలో ఫైనాన్షియల్ అడ్వయిజర్, సర్వే డిపార్ట్మెంట్, టెలికాలర్స్, కె.ఎఫ్.సిలో టీమ్ మెంబర్స్, ఇండో ఎం.ఐ.ఎం. కంపెనీలో టెక్నిషియన్, సిఐఇ ఆటోమోటివ్ ఇండియా లిమిటెడ్ టెక్నిషియన్, డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ (ప్రొడక్షన్), అలాగే డి.డి.యు.జి.కె.వై స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం కల్పించనున్నారు. పై ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమో, డిగ్రీ & బి.టెక్ ఉత్తీర్ణులైన 30సం.లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.12,000/- నుండి రూ.20,000/- వరకు జీతం + ఇన్సెంటివ్స్, భోజనం, వసతి & రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 05వ తేదీ సోమవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం 9 గం౹౹లకు సర్టిఫికెట్స్ జెరాక్స్ లతో హాజరుకావలెను. మరిన్ని వివరాలకు సెల్: 7799376333, ఌఌ.జఱఆఖిఝఱశీఎం.ఌశీఏ సంప్రదించాలని వికాస, కాకినాడ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.లచ్చారావు తెలియజేశారు.

## వాహనాలు నడపడంలో జాగ్రత్తలు పాటించాలి


**- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** వాహనాలు నడిపే సమయంలో మోటారు వాహనాల యజమానులు, సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని రంపచోడవరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్ రాజేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా రంపచోడవరం రవాణా శాఖ కార్యాలయంలో మోటార్ వాహనాల యజమానులు, సిబ్బందితో శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ రహదారి భద్రతా మాసోత్సవాలు గురించి మాట్లాడారు. రోడ్డు భద్రతపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు పాటించవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే వాహనాలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా వాహనాలతో ఉంచుకోవాలని సూచించారు. విధిగా మోటార్ సిబ్బంది డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అలాగే సక్రమంగా సకాలంలో వాహనాలకు సంబంధించిన పన్నులు, ఇన్సూరెన్స్ చెల్లించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రహదారులపై వాహనాలు నడిపే సమయంలో ఓవర్ టేకింగ్ చేసేటప్పుడు వేగంగా నడపరాదని విజ్ఞప్తి చేశారు. మోటారు వాహనాల యజమానులు సిబ్బంది నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని రాజేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ ప్రాంతంలోని ఆటోలు, గూడ్స్ వాహనాలు, లారీలు, ఇతర వాహనాల యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ్మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు అసెంబ్లీ స్థానానికి ఉమ్మడి దరఖాస్తు..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :**రానున్న ఎన్నికలకు ప్రత్తిపాడు అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు ఉమ్మడి వెంకటరావు పార్టీ అధిష్టానానికి దరఖాస్తును అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రివర్యులు ఎంఎం.పల్లంరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి, కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుకోటి పాండురంగారావు, కాకినాడ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ మల్లిపూడి శ్రీరామచంద్ర మూర్తి ( రాంబాబు) తదితరుల ఆశీస్సులతో ప్రతిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ఉమ్మిడి వెంకట్రావు 2024 లో జరగబోవు శాసనసభ ఎన్నికలలో ప్రత్తిపాడు నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా రెండవసారి శుక్రవారం విజయవాడ ఆంధ్ర రత్న భవన్ నందు కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ఆఫీసర్ సురేష్ మరియు పిఎన్‌ఆర్ లకు ప్రత్తిపాడు నియోజకవర్గంలో అప్లికేషన్ దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోయేటి సూర్య ప్రకాష్ రావు, రాష్ట్ర బీసీ సెల్ కోఆర్డినేటర్ కొల్లు వీర గణేష్, కాకినాడ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొప్పన కోటేశ్వరరావు , ప్రతిపాడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎనుమల రాజా, ప్రతిపాడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిడ్డి రాజబాబు,సమన్వయ కమిటీ మెంబర్ పోతాబత్తులు పెదబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిణి డా. కృతికా శుక్లా ఆదేశించారు.

శుక్రవారం అమరావతి నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సీఈవో ముఖేష్ కుమార్ మీనా.. ఎన్నికల సన్నద్ధత, ఎలక్ట్రోరల్ రోల్‌పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. ఇన్చార్జి డీఆర్వో, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, ఆయా నియోజకవర్గాల ఈఆర్వోలతో కలిసి హాజరయ్యారు. ఫాం 6, 7, 8 దరఖాస్తుల పరిష్కారం, తుది ఓటర్ల జాబితాలోని సమస్యలు, మార్పులు చేర్పులు, 18-19 వయస్సు గల ఓటర్ల వివరాలు, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ, పోలింగ్ కేంద్రాలు, ఈవీఎంలు, వీవీపాడ్స్ స్టోరేజ్ ప్రణాళిక, కౌంటింగ్ కేంద్రాలు వంటి అంశాలపై ఎన్నికల సీఈవో ఈ సందర్భంగా కలెక్టర్లతో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులతో మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తతతో ఉండడంతోపాటు ఎన్నికల కమిషన్ నిబంధన సక్రమంగా అమలు చేయాలన్నారు. గత నెల 22న తుది ఓటరు జాబితా ముద్రించడం జరిగిందని జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 1,637 పోలింగ్ కేంద్రాల్లో 15,99,613 ఓటర్లుగా నమోదు చేసుకున్నారన్నారు. ఓటు నమోదు నిరంతరం కొనసాగే ప్రక్రియని మార్పులు చేర్పులకు నామినేషన్ చివరి తేదీ వరకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన కనీస సౌకర్యాలు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 18-19 వయసు మధ్య ఉన్న యువతను ఓటర్లుగా నమోదు చేయడంతో పాటు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో కాకినాడ కమిషనర్ జె.వెంకటరావు, కూడ వీసీ, ఎండీ పి.కృష్ణమూర్తి, కెఎస్ఈజెడ్ ఎస్డీసీ కె.వి.రామలక్ష్మి, పెద్దాపురం ఆర్డీవో జే.సీతారామరావు, బిసి కార్పొరేషన్ ఈడీ అద్దంకి శ్రీనివాసరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిపథ్ నియామక పరీక్ష రిజిస్ట్రేషన్‌కు ఈ నెల 6వ తేదీ రాత్రి 11 గంటలలోపు గడువు

కాకినాడ, మేజర్ న్యూస్ : అగ్నిపథ్ స్కీమ్ క్రింద భారత వైమానిక దళంలో అగ్నివీర్ వాయు ఇన్ టేక్ 1/2025 ద్వారా కాడెట్ నియామక పరీక్షకు హాజరైయ్యేందుకు ఆశక్తి కలిగిన అర్హులైన అవివాహిత యువతీ, యువకులు ఈ నెల 6వ తేదీ రాత్రి 11 గంటలలోపు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వెబ్ పోర్టల్ https://agnipathvayu.cdac.inలో రిజిస్టర్ చేసుకోవాలని 12 ఎయిర్ మెన్ సెలక్షన్ సెంటర్, సికింద్రాబాద్ జారీ చేసిన ప్రకటనలో తెలిపింది. ఈ నియామాలకు ఆన్ లైన్ పరీక్షలు 2024 మార్చి 17వ తేదీ నుండి జరుగుతాయి. 2004 జనవరి 2వ తేదీ నుండి 2007 జనవరి 2వ తేదీలు (ఈ రెండు తేదీలతో సహా) మధ్య జన్మించిన యువతీ యువకులు ధరఖాస్తు చేసుకోవచ్చునని, విద్యార్హతలు, రిజిస్ట్రేషన్, పరీక్ష రుసుము తదితర పూర్తి వివరాలను వెబ్ పోర్టల్ నుండి పొందవచ్చుని ఈ ప్రకటనలో తెలిపారు. కాకినాడ జిల్లాలో అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా కోరారు.

# వేమగిరిలో ఈనెల 11న "దళిత సింహ గర్జన"



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా వేమగిరిలో ఈనెల 11వ తేదీన జరగనున్న దళిత సింహ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దళిత సింహ గర్జన చీఫ్ ఆర్గనైజర్ జీవి. శ్రీరాజ్ పిలుపునిచ్చారు.శుక్రవారం కొవ్వూరు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో దళిత సింహ గర్జన పోస్టర్ ను దళిత సంఘాల నాయకులతో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎస్సీలకు సంబంధించి 27దళిత సంక్షేమ పథకాలు రద్దు చేయడం జరిగిందన్నారు. దళితులందరూ జగన్ కు ఓటు వేసి మోసపోయారని దళిత జాతిని చైతన్యం పరచాలన్నదే ఈ సభ ఉద్దేశం అన్నారు .దళితులు సమాజంలో వెనుకకు నెట్ట వేయబడ్డారని ఈ ప్రభుత్వం దళిత జాతిని పూర్తిగా నాశనం చేసిందని ఆరోపించారు. ఈ ప్రభుత్వం గద్దె దిగేలా ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. దళిత నాయకులు బొంత శ్యామ్ రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 27 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేయడంతో పాటు, అంబేద్కర్ విదేశీ విద్యను కూడా రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వంలో దళితులపై అరాచకాలు పెరిగిపోవడమే కాకుండా దళితులకు రక్షణ లేదన్నారు. రానున్న రోజుల్లో దళితులు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు చోళ్ళ రాజు, కొడమంచిలి రమణ, వారాప్రభాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం దెందులూరు "సిద్ధం" కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** పేదవారికి పెత్తందారులకు మధ్య జరిగే ఈ యుద్ధంలో అందరూ సిద్ధంగా ఉండాలని కొవ్వూరు నియోజవర్గ ఇన్‌ఛార్జ్, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పిలుపునిచ్చారు. శనివారం దెందులూరులో నిర్వహించే " సిద్ధం " కార్యక్రమాన్ని పాల్గొనడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విచ్చేస్తున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వెంకట్రావు పిలుపునిచ్చారు. సిద్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ మెరక వీధి వాటర్ ట్యాంక్ వద్ద నుండి మెయిన్ రోడ్డు మీదగా పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ పేదవారికి పెత్తందారులకు మధ్య పోరాటానికి మేమంతా సిద్ధమని అన్నారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో జగన్ పేదవారికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అందజేసి పేదల పక్షాన ఉన్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించారని తెలిపారు. గత 14 సంవత్సరంలో చంద్రబాబు పాలన, ఈ ఐదు సంవత్సరాల జగన్ పాలనలోని వ్యత్యాసాన్ని ప్రజలే గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, మహిళా అధ్యక్షురాలు ఏలూరి విజయలక్ష్మి, రుత్తల భాస్కరరావు, అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర,సుంకర సత్యనారాయణ, ఉప్పులూరి సూరిబాబు, కంటమణి రమేష్, వెంద్ర సూరిబాబు, ముళ్ళపూడి కాశి, చౌటుపల్లి వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# అనధికారిక లేఅవుట్లు

**- పట్టించుకోని అధికారులు**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మెర్లపాలెం గ్రామంలో అడ్డు అదుపు లేకుండా అనధికారికంగా లే అవుట్ లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వీటిని అడ్డుకోవాలిసిన రుడా విజిలెన్స్. పంచాయతీ శాఖ లకు చెందిన అధికారులు కాసులు దండుకుని చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బొబ్బర్లంక నుండి రావులపాలెం పోవు రోడ్డును ఆనుకుని మరియు ఉబలంక ఎస్‌విజీ కాన్వెంట్ నుంచి వాసంశెట్టివారిపాలెం పోవు రోడ్డున అనుకుని మెర్లపాలెం గ్రామంలో అక్రమార్కులు అనధికారిక లేఅవుట్లు వేసి బహిరంగంగా విక్రయాలు చేస్తున్నప్పటికి పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నాయకుడు అండదండలతోనే ఈదందా యదేచ్ఛగా సాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. నిబంధన ప్రకారము ఏదైనా గ్రామంలో లే అవుట్ వేయాలంటే, వేసి ఇండ్ల స్థలాలు అమ్మకాలు జరపాలంటే రెవెన్యూ అధికారుల నుంచి భూమికి ల్యాండ్ కన్వర్షన్ చేయించుకోవాలి. అనంతరం రుడా (రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటి) నుంచి ప్లాన్ అప్రూవల్ పొంది అనంతరం ప్లాట్ లు అమ్మకాలు జరపాలి. ప్రతిపాదిత లే అవుట్ లో 10 శాతం భూమి గ్రామ పంచాయతీకి స్వాధీనం, ప్రతి ప్లాటుకు గ్రామపంచాయతీ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందిన అనంతరం ట్రాన్స్కో అధికారులు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి. కానీ అందుకు విరుద్ధంగా మెర్లపాలెంలో లేఅవుట్లకు రుడా అనుమతులు లేకుండా అక్రమార్కులు ఇండ్ల స్థలాల అమ్మకాలను జరుపుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ పంచాయతీ సిబ్బందిపై అధికార జులుం ప్రదర్శించి లే అవుట్ మొత్తానికి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొంది నిబంధనలకు విరుద్దంగా ప్లాట్లుగా విక్రయాలు నిర్వహిస్తున్నారు. గ్రామపంచాయతీకి లేఅవుట్లో 10 శాతం భూమి సామాజిక అవసరాలకు ఇవ్వవలసి ఉండగా ఆ నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు. దీనిపై ఇప్పటికైనా విజిలెన్స్, రుడా, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు దృష్టి సారించి అనధికారిక లేఔట్‌లో విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సామూహిక ఎలుకల నిర్మూలనకు చర్యలు



**పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జడ్పిటిసి గవరసాన సూరిబాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.వి.ఎస్.సి.హరిలు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఎలుకల బెడద అని వీటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. వ్యవసాయాధికారి హరి తెలుపుతూ ఎలుకల నివారణకు బ్రోమోడల్ అనే మందును పూర్తి రాయితీపై రైతులకు అందజేయడం జరుగుతుందని, రైతులందరూ కలసి సామూహికంగా ఒకేసారి మందు పెట్టడం వలన ఎలుకలను సమర్ధవంతంగా నిర్మూలించవచ్చునని తెలిపారు. ఎడిఎ ఎన్.దైవకుమార్ తెలుపుతూ ఈ మందులను కలిపేటపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చేతులతో కలపరాదని, చేతులకు గ్లౌజులు వేసుకుని కలపాలని సూచించారు. మందు కలిపిన తరువాత తలనెప్పి, మగత వంటివి వచ్చినట్లైతే విటమిన్ -'కె' అనే ఇంజక్షన్ అందుబాటులో పెట్టుకోవాలని ఆయన సూచించారు. అలాగే రైతు భరోసా కేంద్రంలో ఈ మందు అందుబాటులో ఉందని, వీటిని రైతులకు అందజేయడం జరుగుతుందని, ఎడిఎ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి కె.సంజయ్‌కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు పల్లా గంగారావు, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.


## అమలాపురం పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం: 05/2024-ఎ1 తేది. 02.02.2024

**బహిరంగ వేలం నోటీసు**

2024-2025 ఆర్థిక సంవత్సరమునకు అమలాపురం పురపాలక సంఘమునకు చెందిన రోజువారి మార్కెటుయందు రుసుము వసూలు చేసుకొను హక్కునకు బహిరంగ వేలమును ది.19.02.2024 సోమవారం ఉదయం గం.11.00ల లగాయతు సదరు పాటలు పూర్తి అగువరకు పురపాలక సంఘ కార్యాలయము నందు శ్రీయుత కమీషనరు వారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. వేలము నందు పాల్గొనువారు ముందుగా అందుకు సంబంధించి ధరావత్తు నగదుగా లేదా డి.డి. చెల్లించి సాల్వెన్సి సర్టిఫికెటు దాఖలు పరచి పాటలయందు పాల్గొనవచ్చును.

| వ. నెం. | గుత్త వివరము | వేలము సమయము నందు ముందుగా చెల్లించవలసిన ధరావత్తు రూ. | సాల్వెన్సీ విలువ రూ. | గుత్త కాలము | అడ్వాన్స్ స్టాంపు డ్యూటీ |
|---|---|---|---|---|---|
| 1 | రోజువారి మార్కెట్టు, వారపు మార్కెట్, చేపల మార్కెట్ మరియు పురపాలక సంఘ పరిధిలో గల రోడ్డు మార్జినుల యందు కూరగాయలు, పండ్లు, కాయలు మరియు ఇతరములు ఫీజులు వసూలు చేసుకొనే హక్కు | రూ.7,00,000/- | రూ.20,00,000/- | 01.04.2024 టు 31.03.2025 | 80,000/- (రిజిష్టర్డ్ అగ్రిమెంటు) |

షరతులు : గెజిట్ నోటిఫికేషన్ నెం.14, తేది. 31.01.2024 గల షరతులకు లోబడి సదరు వేలం పాటయందు పాల్గొనవలెను. ఇతర వివరములు ఆఫీసు పని చేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

(సం) యస్.మనోహర్
కమీషనరు,
అమలాపురం పురపాలక సంఘం

# ఏజెన్సీలో మీ సేవలు అద్భుతం



**- తహశీల్దార్ శ్రీధర్ ఘనంగా వీడ్కోలు -జడ్పీటిసి వాళ్ళ రంగారెడ్డి**

**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీలో మీసేవలు ఎన్నటికీ మరువలేమని జడ్పీ.టి.సి.వాళ్ళ రంగారెడ్డి స్పష్టంచేశారు.శుక్రవారం,తహశీల్దార్ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శాలువాతో సన్మానించారు.అనంతరం జడ్పీ.టి.సి.వాళ్ళ రంగారెడ్డి, మాట్లాడుతూ ఏజెన్సీప్రాంతంలో మండల తహశీల్దార్ గా ప్రయాణం మొదలు పెట్టి అందరికీ సేవలందించారని ఆయన గుర్తుచేశారు. డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందారని హర్షం వెలిబుచ్చారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏ.ఓ.గా భాద్యతలు స్వీకరించబోతున్న సందర్భంగా ఎన్ శ్రీధర్ కి అభినందలు తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమంలోతెలుగుదేశం మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, మాజీ జడ్పీ.టి.సి.ముత్యాల రామారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు,సవలం రాజేంద్రప్రసాద్,తెలుగు మహిళా ఆకోజు భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురంలో ప్రధాని ఉచిత ఉజ్వల గ్యాస్ పంపిణీ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామం లో ఇప్పటి వరకు గ్యాస్ కనెక్షన్ లేని మహిళలకు బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ చేతుల మీదుగా ఉచిత గ్యాస్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు ద్వారా ఇప్పటి వరకు గ్యాస్ పొందని మహిళలు దరఖాస్తు చేసుకోవాలని రాంకుమార్ కోరారు. ఈ గ్యాస్ తీసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం 300 రూపాయలు సబ్సిడీ కల్పిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కాకినాడ జిల్లా కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ వెలుగూరి హరే రామ, జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్, మండల అధ్యక్షులు కూరాకుల రాజా, సాపసెట్టి లోవ రాజు, భారత్ గ్యాస్ ఏజెన్సీ అధినేత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 2022 ఏజెన్సీలో వరదల సమయంలో అద్భుతమైన సేవలు

**- వరరామచంద్రాపురం, ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానం**
**- ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు**

**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీలో వరదల సమయంలో వరరామచంద్రాపురం, మండలంలో అద్భుతమైన సేవలు అందించారని ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీ బాబు అన్నారు. శుక్రవారం ఏ.ఎస్.డి.ఎస్.కార్యాలయంలో ఎన్. శ్రీధర్, పదోన్నతి పై వెళుతున్నందున అభినందన వీడ్కోలు సభను సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ ఉండవల్లి గాంధీ బాబు,ఏర్పాటుచేశారు.

ఈ కార్యక్రమంలో వి.ఆర్.పురం,జడ్పీ. టి.సి.ముత్యాల రామారావు, వి.ఆర్.పురం మండలం మండల ప్రజా పరిషత్ అధికారి ఫణీంద్ర, ముత్యాల రామారావు, ప్రజా ప్రతినిధులు,పాత్రికేయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీ బాబు, మాట్లాడుతూతహశీల్దార్ ఎన్. శ్రీధర్ ఈ ప్రాంతంలో జులై 2019 వచ్చి ,ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నాయకులతో కలిసి సమన్వయంగా పనిచేశారని అన్నారు. ఇక్కడ ఏజెన్సీ ప్రాంతంలో, తహశీల్దారుగా శ్రీధర్ గారు చేసిన కృషిని కొనియాడారు. ప్రతీ గ్రామంలో,ప్రతీ ఊరిలో ప్రతీ ఒక్కరీని పేరుతో పిలిచే తహశీల్దార్ ఎవరైనా ఉన్నారు అంటేఅదిఎన శ్రీధర్ మాత్రమేనని ఆయన గుర్తుచేశారు. సామాన్య ప్రజలను సైతం, పలకరించే గుణం కలిగిన తహశీల్దార్ ఎన్ శ్రీధర్ని ఆయన తెలిపారు. తహశీల్దార్ ఎన్ శ్రీధర్,మాట్లాడుతూ ప్రాంతంలో 2019 జులైనెలలోచార్జీ తీసుకుని, ఇక్కడ ప్రాంతానికి వచ్చానన్నారు, ఇక్కడి నాయకుల సహకారం ముఖ్యంగా ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ చైర్మన్ గాంధిబాబు, సహాయ సహకారాలు మరువలేనివని, ఆయన అన్నారు.



కోవిడ్ సమయంలో చాలా తక్కువ కేసులు నమోదు అయ్యాయి, ఇక్కడి పూర్తిగా ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ చైర్మన్ గాంధీబాబు, సహాయం "మరియు" నాయకులు సహకారం చాలా విలువైందని 2022 వరదలు అంచనాలకు మించి రావడంతో 15 గ్రామాలను ముంపు గ్రామలుగా గుర్తయించడం జరిగినది. ముంపు పరిహారం విషయంలోపట్టాలు విషయంలో చాలా చాలెంజ్గా పనిచేయడం జరిగినదని గత4 సంవత్సరాల సర్వీస్ గుర్తుచేసుకున్నారు. ఈ ప్రాంతంలో నా సేవలు అవసరమైనప్పుడు తప్పకుండా వస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.డి.ఎస్ సిబ్బంది, తహసీల్దార్ ఆఫీసు సిబ్బంది, ఎం.పి.డి.ఓ. ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎపి ఇఆర్సి ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న విద్యుత్ వినియోగదారులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం డివిజన్ పరిధిలోని సామర్ల కోట ఎలక్ట్రికల్ ఇఇ కార్యాలయం నందు నిర్వహించిన ఎపి ఇఆర్సి (వీడియో కాన్ఫరెన్స్ద్వారా విశాఖపట్టణం నుండి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణకు) ముగ్గురు విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నట్లు ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.వి.ఎన్.డి. ఎస్.ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ముగ్గురు విద్యుత్ వినియోగదారులు పాల్గొని వారి సూచనలను చేసి, సందేహాలను నివృత్తి చేసుకోవడం జరిగినట్లు ఇఇ ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ రాంబాబు, పలువురు విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం



పి.గన్నవరం, మేజర్ న్యూస్ : బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ నుండి నిర్వహించనున్న పల్లెకు పోదాం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని పి.గన్నవరం నియోజకవర్గ బిజెపి శ్రేణులకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోదావరి జిల్లాల ఇన్చార్జ్ సాగి కాశీ విశ్వనాథరాజు సూచించారు. ఈ మేరకు పి.గన్నవరంలో నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి చీకురుమిల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బిజెపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల చేపట్టిన వికాషిత్ భారత్ సంకల్పయాత్ర విజయవంతంగా పూర్తయిందని స్ఫూర్తితో బిజెపి శ్రేణులు గ్రామానికి పోదాం కార్యక్రమాన్ని ఈనెల 9, 10, 11 తేదీలలో విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామస్థాయిలో పల్లెకు పోదాం కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి బిజెపి నాయకులు ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని కరపత్రాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీ వేమా, బిజెపి జిల్లా ఇన్చార్జి పొట్లూరి రామ్మోహనరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకూరి గోపాలకృష్ణ, నాయకులు అడబాల సత్యనారాయణ, కర్రీ చిట్టిబాబు, ఇళ్ల సత్యనారాయణ, మోకా సుబ్బారావు, గనిశెట్టి వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి సాయిబాబు, పిల్ల వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, కుడిపూడి చంద్రశేఖర్ బాబు, గాడి సత్తిబాబు అప్పన గణపతి, వేగి వెంకటేశ్వరరావు, మోకా ప్రసాద్, తిక్క సత్తిబాబు, అద్దాల వెంకటేశ్వరరావు, ఆకుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ బీసీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి బీసీలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తున్నారని, అలాగే గౌడ సామాజికవర్గానికి శాసన సభ స్థానాలలోని పెద్దపీట వేసారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టి కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని గౌడ సంఘ రాష్ట్ర అధ్యక్షులు తాతా కృష్ణారావును ఆయన స్వగృహంలో తలారి వెంకట్రావు, నియోజకవర్గ పరిశీలకులు రాజీవ్ కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతా కృష్ణారావు నియోజకవర్గంలో గౌడ సామాజిక వర్గ పరిస్థితులను తలారికి వివరించారు. రాజకీయంగా గౌడలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందని, నామినేటెడ్ పదవులలోను స్థానం కల్పించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో గౌడ సామాజిక వర్గం మద్దతు ఇవ్వాలని తలారి కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి. కౌన్సిలర్ కంఠమణి రమేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టి నాయకులు సుంకర సత్యనారాయణ,ఉప్పులూరి సూరిబాబు, గారపాటి శ్రీనివాస్, చాగల్లు మండల ఎంపీపీ మట్టా వెంకట్రావు, ఆరికిరేవుల సర్పంచ్ మట్టా శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టా వీరబాబు, కొవ్వూరు మండల జడ్పిటిసి బొంతా వెంకట లక్ష్మి, మారిశెట్టి సత్తిబాబు, అయనం నాగరాజు, గౌడ సామాజిక వర్గ నాయకులు పాల్గొన్నారు.

# దూసరపాములో 70 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని దూసరపాము గ్రామంలో శుక్రవారం స్థానిక పాస్టర్ కోట సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక పెంతెకోస్తు ప్రార్ధనా మందిరం వద్ద పిఠాపురం క్రిస్టియన్ మెడికల్ హాస్పిటల్( అగ్రహారం సిఎంసీ ) కంటివైద్య నిపుణులు అమృతరావ్ 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 15 మందికి కంటి ఆపరేషన్లు అవసరం అయినట్లు గుర్తించారు. ఈ శిబిరంలోబిపి, రక్త పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఆనందరావు, రాజేంద్ర ప్రసాద్, రత్నం, స్టాఫ్ దేవిక, శ్రద్ధాంజలి పాల్గొని వైద్య సేవలు అందించారు. ఏలేశ్వరం జీసస్ మినిస్ట్రీస్, విజయ్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ విజయ్ బాబు ప్రోత్సాహంతో కంటి సమస్యతో బాధపడుతున్న 15 మందిని ఆపరేషన్కు తరలించడం జరిగింది.

# ఏలేశ్వరం కమిషనర్గా శివప్రసాద్..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మున్సిపల్ కమిషనర్గా కే శివప్రసాద్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇదే మున్సిపాలిటీలో మేనేజర్గా పనిచేసిన శ్రీనివాసుకు పదోన్నతిపై కమీషనర్గా ప్రభుత్వం బాధ్యత అప్పగించింది. గత రెండు సంవత్సరాల నుంచినగర పంచాయతీ కమిషనర్గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ప్రభుత్వం తాజా బదిలీల్లో భాగంగా కే శివప్రసాద్ ను కమిషనర్గా బదిలీ చేయడంతో శుక్రవారం ఆయన కమిషనర్ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు విశాఖ పట్నం జోనల్ కమిషనర్గా పనిచేసిన శివప్రసాద్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా పనిచేస్తూ ఏలేశ్వరం నగర పంచాయతీ అభివృద్ధికి పాటుపడతారని అన్నారు. ప్రజలు, పాలకుల సమన్వయంతో నగర పంచాయతీని మరింత అభివృద్ధి పదం వైపు నడిపించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్యేను మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువాతో సత్కరించారు. చైర్పర్సన్ దంపతులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# కాకినాడలోనే ఇళ్ళు కట్టుకునే విధంగా జనసేన పార్టీ హామీ



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడలోనే ఇళ్ళు కట్టుకునే విధంగా జనసేన పార్టీ హామీ ఇస్తోందని ముత్తా శశిధర్ తెలియచేసారు. కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ్ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో డైరీఫారం ప్రాంతంలో కొమ్మన సూర్య ప్రకాష్ మరియు బడిగంటి సురేష్ ఆధ్వర్యంలో మన నివాసానికి ఇంటి స్థలం కావాలి మన కాకినాడలోనే అని అంటూ మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడ్డాకా జగన్మోహన్ రెడ్డి భీంలీలో యుద్ధానికి మేము సిద్ధం అని అన్నారనీ దానికి ప్రతిగా కాకినాడలోని ప్రజలు ప్రతి ప్రాంతం వాళ్ళు మేము సిద్ధం అని అంటున్నారన్నారు. ఆయన యుద్ధానికి ఎందుకు సిద్ధం అన్నారో తెలియదు కానీ, ఇక్కడ మాత్రం మాకు కాకినాడలోనే ఇళ్ళు కావాలి అని అంటూ, మేము కాకినాడలోనే పుట్టి పెరిగామనీ, మాకు ఇళ్ళు కావాలి అని అడిగితే ఎక్కడో కొమరగిరిలో ఇళ్ళని కేటాయించారనీ, 50 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ కడతారనీ, 500 కోట్లు టి.డి.ఆర్. బాండ్లు ఇస్తారనీ మరి మాకు ఇళ్ళు ఇవ్వడానికి డబ్బులు లేవన్నట్లు ఎక్కడో ఇవ్వడమేంటన్నారు. కాకినాడలోనే మాకు ఇళ్ళు కావాలి అని అంటూ నినాదాలు ఇచ్చారు. కాకినాడలోనే ఇళ్ళకోసం మేము యుద్ధం చెస్తామంటూ కాకినాడలోనే ఇళ్ళకోసం జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపుతాం, కాకినాడలోనే ఇళ్ళకోసం ద్వారంపూడిని గద్దె దింపుతాం అని తెలియచేసారు. కాకినాడలోనే ఇళ్ళు కట్టుకునే విధంగా వీరందరికీ జనసేన పార్టీ హామీ ఇస్తోందని తెలియచేసారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కాకినాడలోని ప్రతి పేదవాడికీ కాకినాడలోనే ఇల్లు ఇస్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ, సిటి ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ, సత్య, నాగ కుమార స్వామి, నాని, కండవిల్లి దుర్గబాబు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విలువలే విధి నిర్వహణలో ఉద్యోగిని ఉత్తమ స్థానంలో ఉంచుతాయి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ద్రాక్షారామంలో రాజపత్ర ప్రధానోపాధ్యాయినిగా పనిచేసి పదవీ విరమణ చేసిన గున్నం రాజేశ్వరికి పదవీ విరమణ మహోత్సవ సభ శుక్రవారం ద్రాక్షారామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. దీనికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని సి.హెచ్.ఆర్. పద్మావతి సభా అధ్యక్షతన జరిగిన సభలో మున్సిపల్ చైర్ పర్సన్ శెట్టి శ్రీదేవి, జెడ్పిటిసి సభ్యులు వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షురాలు అంబటి భవాని మాట్లాడుతూ రాజేశ్వరి అతి తక్కువ సమయంలోనే ఎన్నో ఉత్తమమైనటువంటి కార్యక్రమాలు నిర్వహించారని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ అరుణ, మండల ఉపాధ్యక్షురాలు నరాల రాజ్యలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్, వైఎస్సార్ పార్టీ చీఫ్ విప్ సాయి ప్రసాద్ వాడ్రేవు లు మాట్లాడుతూ రాజేశ్వరి చేసిన సేవలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, మరొక మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరి, మాజీ సైన్స్ అధికారి వసంత కుమార్, జిల్లా పిఆర్టియు అధ్యక్షులు తిలక్ బాబు మాట్లాడుతూ ఇటువంటి ప్రధానోపాధ్యాయులు అందరికీ ఆదర్శంగా తీసుకుని పాఠశాలని సమున్నత స్థానంలో ఉంచాలని తెలియజేశారు. పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ దుర్గ, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు నున్న కళ్యాణ్ చక్రవర్తి మరియు కోటిపల్లి అబ్బు, పాఠశాల వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాపిరెడ్డి ముత్యాలరావు, వీర్ రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాల సమర్థ నిర్వహణలో ప్రధానోపాధ్యాయులు కీలక భాగస్వామ్యం వహిస్తారని, ఆ బాధ్యతను ఉన్నతంగా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు, జిల్లా సైన్స్ అధికారి జివిఎస్ సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ, తుది ఓటరు జాబితా అంశాలపై సమీక్ష




రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఎన్నికల నిర్వహణ ముందస్తు ఏర్పాట్లు, తుది ఓటరు జాబితా తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారి, మరియు పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ నుంచి కలక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కే. మాధవీలత, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత జిల్లా కి చెందిన వివరాలు తెలియ చేస్తూ, జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజక వర్గాల పరిధిలో 1569 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. 2014 , 2019 ఎన్నికల సందర్భంగా గుర్తించిన సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి మేరకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. ఎన్నికల సిబ్బందిని గుర్తించే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలైన విద్యుత్, త్రాగునీటి వసతి, మరుగు దొడ్లు, ర్యాంపు లు తదితర అంశాలపై ఇప్పటికే ఈ ఆర్ వో లకు సూచనలు చేసినట్లు తెలిపారు. ఎస్ ఎస్ ఆర్ 2024 తుది జాబితా అనుసరించి వస్తున్న ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పరిష్కారం చెయ్యడం జరుగుతోందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా గణాంకాల ప్రకారం 18-19 మధ్య వయస్సు ఉన్న ఓటర్లు సుమారు 47,333 మందిగా అంచనా వెయ్యగా ఇప్పటి వరకూ 37,200 మంది యువ ఓటర్లకు ఓటుహక్కు కల్పించడం జరిగిందన్నారు. మాస్టర్ ట్రైనర్ ల ద్వారా ఎన్నికల విధుల్లో పాల్గొనే వివిధ బృందాల అధికారులకు, సిబ్బందికి శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు. ఓటు హక్కు వినిగియోగం పై కూడా వివిధ మాధ్యమాలు, ప్రదర్శనలు , అగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియ చేశారు. అనపర్తి, నిడదవోలు నియోజక వర్గాల పరిదిలో కొత్తగా ఈ ఆర్ ఓ లను నియమించడం జరిగిందనీ, అనపర్తి ఈ ఆర్ ఓ గా ఎమ్. మాధురి జాయిన్ అవ్వగా, నిడదవోలు ఈ ఆర్ వో రమణా నాయక్ ఇంకా జాయిన్ కావలసి ఉందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కే..దినేష్ కుమార్, కొవ్వూరు సబ్ కలెక్టర్ ఆసుతోష్ శ్రీవత్సవ్, సహాయ కలక్టర్ సి..యశ్వంత్ కుమార్, డి ఆర్వో జి. నరసింహులు, నియోజక వర్గ ఎన్నికల అధికారులు రాజానగరం - ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి, గోపాలపురం - ఓఎస్జిసి ఎస్.డి.సి., ఎమ్. వెంకట సుధాకర్, అనపర్తి - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (గెయిల్ (ఐ) లిమిటెడ్) ఎమ్. మాధురి, కలెక్టరేట్ ఎన్నికల సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు సామర్లకోట జట్టు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆంధ్ర జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో భాగంగా కాకినాడ నందు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో సామర్లకోట బల్లమార్కెట్ 8వ సచివాలయంకి చెందిన జట్టు విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. శుక్రవారం డి.ఎస్.ఎ మైదానంలో సామర్లకోట, ముమ్మిడివరం జట్లు మధ్య జరిగిన పోటీల్లో సామర్లకోట జట్టు తొలుత బ్యాటింగ్ చేపట్టి నిర్ణీత 10 ఓవర్లకి 90 పరుగులు చేయగా, 91 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముమ్మిడివరం జట్టును కేవలం 30 పరుగులకే సామర్లకోట జట్టు కట్టడి చేసి విజయం సాధించింది.బ్యాటింగ్, బౌలింగ్ విభాగంలో మణి, దత్తులు అద్భుత ప్రదర్శనను కనబర్చడం జరిగింది. సామర్లకోట జట్టు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సామర్లకోటలో పలువురు మాజీ క్రికటర్లు వారిని అభినందించారు.

**ఒరిజినల్ పాస్పోర్ట్ పోయినది**

దూలిపల్లి సత్యప్రియ, D/o దూలిపల్లి నాగేశ్వరావు, W/o వనం వీరబాబు, డోర్.నెం.14-1-30, పుల్లయ్యకాలువ వీధి, పిఠాపురం (M) 533450, కాకినాడ జిల్లా. నా యొక్క పాస్పోర్ట్ నెం. B0528701. ది.20-09-2023 నాడు నేను పుల్లయ్యకాలువ వీధిలోని మా ఇంటి వద్ద నుండి పిఠాపురం కోటగుమ్మం సెంటర్కు జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు తెలియచేయగలరు.

సెల్ : 9640725485.

దూలిపల్లి సత్యప్రియ, D/o దూలిపల్లి నాగేశ్వరావు, W/o వనం వీరబాబు, డోర్.నెం.14-1-30, పుల్లయ్యకాలువ వీధి, పిఠాపురం (M) 533450.

# అక్రమంగా డోమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్న హొటళ్లపై విజిలెన్స్ దాడి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** డోమెస్టిక్(గృహ) సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారి సురేష్ బాబు హెచ్చరించారు. శుక్రవారం ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎ.సురేష్ బాబు ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం పట్టణములోని రైల్వే స్టేషన్ సమీపములో గల "ఆంధ్ర మిలటరీ" హోటల్ నందు డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా సదరు హోటల్ నందు 05 డోమెస్టిక్ (గృహ) సిలిండర్లు గుర్తించడం జరిగిందన్నారు. సదరు డోమెస్టిక్(గృహ) సిలిండర్లును వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుట కారణముగా రాజమహేంద్రవరం అర్బన్ వారు సదరు 05 డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును స్వాధినపర్చుకొని ఆంధ్ర మిలటరీ హోటల్ ఓనర్ అయ్యిన బి.హేమంత్ కుమార్పై సరఫరా & పంపిణీ నియంత్రణ ఆర్డర్ 2000 క్రింద కేసు నమోదు చేసామన్నారు. ఈ సందర్భముగా ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ డోమెస్టిక్(గృహ) సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖిలలో కార్యాలయ సబ్-ఇన్స్పెక్టర్ జగన్నాధరెడ్డి, కానిస్టేబుల్స్ లోవరాజు, వీరబాబు మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు

సూర్య
తూర్పుగోదావరి
శనివారం
3 ఫిబ్రవరి 2024


## మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎంఇఒ కార్యాలయం ఎదుట ఎపి మధ్యాహ్న భోజన పథక కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు కరక సుబ్బలక్ష్మీ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథక కార్మికులకు నెలకు రూ.10వేలు వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని, అలాగే న్యాయమైన డిమాండ్‌లను వెంటనే తీర్చాలని ఆమె డిమాండ్ చేశారు. 5వ తేదిన డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని, కార్మికులందరూ పాల్గొనాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.క్రాంతికుమార్, మిడ్డే మీల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగమణి, మేడిశెట్టి కుమారి, ఎస్.రాజ్యలక్ష్మీ, దుర్గ, పార్వతి, మంగామణి, శేషారత్నం, యేసురత్నం, ముక్కు అప్పాయమ్మ, దాడి సత్యవతి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంఇఒ చౌదరికి వినతిపత్రం అందజేశారు.

## 10న నవోదయలో 9, 11వ తరగతి అడ్మిట్ కార్డులు విడుదల



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11వ తరగతుల ప్రవేశానికి ఈ నెల 10వ తేదిన ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డులు విడుదల అయినట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ ఆర్.కమలమ్ తెలిపారు.
ఆమె ఒక ప్రకటనలో భాగంగా తెలుపుతూ 2024-25 విద్యా సంవత్సరానికి విద్యాలయలో 9వ తరగతిలో ఖాళీగా ఉన్న 11 సీట్లకు 1136 మంది, 11వ తరగతిలో ఖాళీగా ఉన్న 30 సీట్లకు 486 మంది ప్రవేశ పరీక్షకు ధరఖాస్తు చేశారని ఆమె తెలిపారు. పెద్దాపురం, సామర్లకోటలో 6 పరీక్ష కేంద్రాలలో ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని, ఉదయం 10.30 నుంచి 1.45 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో nvsadmissionclassnine.in,nvsadmissionclasseleven.in వెబసైటు నుండి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని గంట ముందే పరీక్షా కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలని ఆమె తెలిపారు.

# అబద్ధాలకు ప్రతిరూపం చంద్రబాబు - ఎమ్మెల్యే సత్తి

**అనపర్తి, మేజర్ న్యూస్ :** అబద్దాలకు ప్రతిరూపంగా నారా చంద్రబాబు నాయుడు నిలిచారని, అనునిత్యం అబద్ధాలు పలుకుతూ అబద్దాల చంద్రబాబు గా చరిత్రకెక్కిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అనపర్తి ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పచ్చి అబద్దాలకోరని కాతేరులో జరిగిన బహిరంగ సభలో నాపైన, కుటుంబ సభ్యులపైన లేనిపోని ఆరోపణలు చేసి తన స్థాయి దిగజార్చుకున్నారని అన్నారు. ఎవరో ఇచ్చిన స్క్రిప్టును చదవడం తప్ప నిజాలు తెలుసుకుని మాట్లాడాలని నైతిక విలువలను కూడా మరచిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు. దమ్ముంటే 2014 నుండి 2019 వరకు మీ ఎమ్మెల్యే, 2019 నుండి 2024 వరకు నా హయాంలో జరిగిన వ్యవహారాలపై ఎవరు అవకతవకలకు పాల్పడ్డారో చంద్రబాబు మాజీ ముఖ్యమంత్రి హెూదాలో కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ కి లేక వ్రాసి దర్యాప్తు చేయించాలని సవాల్ చేశారు. గ్రావెల్ అవకతవకలకు




సంబంధించి ఎవరు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందో తెలుసుకోమని అన్నారు. మీ ప్రభుత్వ హయాంలో అనుమతికి సొమ్ములు చెల్లించామని చెబుతున్న వ్యక్తులు సత్య ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పి మూడేళ్లు గడుస్తున్న ఇప్పటి వరకు దానికి సమాధానం లేదనే విషయాన్ని చంద్రబాబు గ్రహించాలని ఎమ్మెల్యే అన్నారు. అబద్ధాలు, మోసం, కుట్రలు, కుతంత్రాలు ఇవన్నీ చంద్రబాబు నాయుడుకు వెన్నతో పెట్టిన విద్య అంటూ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అనపర్తి నియోజకవర్గం 2014 నుండి 2019 వరకు అవినీతి కూపంగా మారిందని అదేవిధంగా అనపర్తి ప్రాంత వడ్డీ వ్యాపారులను వేధింపులకు గురిచేయడాన్ని నియోజకవర్గ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరన్నారు. 2014 ముందుగాని 2019 తర్వాత గాని నియోజకవర్గంలో ఎటువంటి అవినీతి జరగలేదన్న విషయం ప్రజలందరికీ తెలుసని ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్రంలో నువ్వు, నీ మనుసులు తప్ప మిగిలిన వారిని అవినీతిపరులు, అక్రమార్కులుగా ముద్ర వేసి రాష్ట్ర ప్రజలను నమ్మించాలనుకోవడం మీ వెర్రితనం మాత్రమే అని ఎమ్మెల్యే సత్తి అన్నారు. ఏదేమైనాప్పటికీ ఎన్ని పిల్లి మొగ్గలు వేసిన, ఎంతమందితో కలిసి పొత్తులు పెట్టుకుని వచ్చిన అంతిమ విజయం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వమే అని ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అవగాహన



**దేవరపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని పల్లంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం ప్రధాన ఉపాధ్యాయులు వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యార్థుల నైతిక విలువలు కార్యక్రమానికి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ ఉత్తమ సమాజ నిర్మాణమే మానవత ధ్యేయమని ఒక్క విద్య ద్వారా మాత్రమే సమాజంలోని పేదరికం, అసమానతలు, రుగ్మతలు తొలగిపోయి ఉత్తమ సమాజం ఏర్పడుతుందని ప్రగాఢ విశ్వాసంతో అనేక విద్యా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానవత కన్వీనర్ మరియు తణుకు ప్రభుత్వ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ బోయపాటి రామలక్ష్మి విద్యార్థులకు నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, కెరియర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు షీల్డ్, మెడల్స్, సర్టిఫిట్స్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ కోర్స్ బుక్స్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మానవత ఉపాధ్యక్షులు ఆచంట సుభాష్ చంద్ర బోస్, డైరెక్టర్ కూచిపూడి సత్యనారాయణ, నల్లమాటి లలిత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలిండియా వెయిట్ లిఫ్టింగ్‌లో సత్తా చాటిన నన్నయ విద్యార్థి



**రాజానగరం, మేజర్ న్యూస్ :** ఛండీఘడ్ యూనివర్సిటీ లో జరిగిన ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో ఈ.కోటేశ్వరరావు మూడవ స్థానం సాధించి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారని వీసీ ఆచార్య కె.పద్మరాజు అభినందించారు. యూనివర్సిటీలో శుక్రవారం వీసీ పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు కోటేశ్వరరావును అభినందించారు. వీసీ వివరాలను తెలియజేస్తూ ఛండీఘడ్ యూనివర్సిటీలో జనవరి 26 నుండి 29 వరకు జరిగిన ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ మెన్ విభాగం 55 కేజీల కేటగిరిలో విశ్వవిద్యాలయ విద్యార్థి ఈ. కోటేశ్వరరావు బ్రాంజ్ మెడల్ సాధించారని చెప్పారు.

ఇటీవల నన్నయ యూనివర్సిటీలో నిర్వహించిన సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో అర్హత సాధించిన ముగ్గురు విద్యార్థులను ఈ పోటీలకు హాజరైయ్యారని, వీరిలో కోటేశ్వరరావు మూడవ స్థానంలో జె.మధుబాబు నాలుగవ స్థానంలో నిలిచారని చెప్పారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ పీఆర్ కాలేజ్ లో చదువుతున్న విద్యార్థులు ఇద్దరిని వీసీ అభినందించారు. వీరు అరుణాచల్ ప్రదేశ్ లో జరిగే ఖేలో ఇండియా గేమ్స్ కు ఎంపిక అయ్యారని తెలియజేసారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ కోటేశ్వరరావును అభినందించి, క్రీడల్లోను విద్యలోను రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య కె శ్రీ రమేష్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా.బి.రామ్ గోపాల్, కోచ్ టి.శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## 'సిద్ధం' సభను విజయవంతం చేయండి - వైసిపి ఇన్‌చార్జి దవులూరి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో నేడు ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో జరిగే సిద్ధం సభను విజయవంతం చేయాలని, పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం దొరబాబు స్వగృహంలో స్థానిక విలేఖరులతో దొరబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. అలాగే జగన్మోహన్‌రెడ్డి వచ్చే ఎన్నికలలో 175కు 175 నియోజకవర్గాలలో వైసిపి జెండా ఎగురవేసే విధంగా, కార్యకర్తలకు, నాయకులకు దిశ నిర్దేశం చేయడానికి సిద్ధం బహిరంగ సభ నిర్వహించబోతున్నారని ఆయన తెలిపారు. పెద్దాపురం నియోజకవర్గానికి చెందిన ప్రతీ కార్యకర్త తరలివచ్చి మన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి సందేశం వినడానికి ఉత్సాహంగా ఉన్నారని దొరబాబు తెలిపారు. అలాగే వచ్చే ఎన్నికలకు మేం సిద్ధం అని ప్రకటించడం జరిగింది. పెద్దాపురం నియోజకవర్గంలో ప్రతీ గ్రామం నుండి ప్రతీ కార్యకర్త దెందులూరు బహిరంగ సభకు వెళ్ళి జగన్మోహన్‌రెడ్డి సందేశం విని, మరుసటి రోజు నుండి ఎన్నికల శంఖారావం పూరించి, జగన్‌ను మరలా ముఖ్యమంత్రి చేయడానికి మేము కూడా సిద్ధమని, పార్టీ క్యాడర్ అంతా సిద్ధం బహిరంగ సభకు బయలుదేరుతున్నామని దొరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెంకే సత్యవతి, బొబ్బరాడ సత్తిబాబు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, ఊబా జాన్‌మోజెస్, వైసిపి నాయకులు నల్లల గోవిందు, వాసిరెడ్డి శ్రీనివాసరావు, బోనాసు గుర్రాజుతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధరలకనుగుణంగా విద్యార్థుల మెనూ ఛార్జీలు పెంచాలి

**- సిఐటియు మండల కార్యదర్శి ఎస్.భగత్**




**దేవరపల్లి, మేజర్ న్యూస్ :** ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెనూ చార్జీలను పెంచాలని సిఐటియు మండల కార్యదర్శి ఎస్ భగత్ డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో దేవరపల్లి లోని స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్లులు సక్రమంగా రాకపోవడం వల్ల మధ్యాహ్న భోజన పథకం కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో కార్మికులకు 10,000 వేతనం ఇస్తావని ఇచ్చిన హామీని అమలు చేయాలని, వంట వండడానికి అనువైన పాత్రలు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పదవి విరమణ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దుగ్గిన రత్న మాణిక్యం కె. రాజకుమారి ఎండి రంజాని ఎం నాగ సుబ్బలక్ష్మి ఎం రాణి ప్రత్తిపాటి కుమారి టీ సుజాత సిఐటియు నాయకులు కె. రత్నాజీ తదితరులు పాల్గొన్నారు.

## నాక్‌లో జల్ వితరణ్ సంచాలక్‌లకు శిక్షణా కార్యక్రమం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పథకం జల్ జీవన్ మిషన్ లో భాగంగా "హర్ ఘర్ జల్ " పేరిట చేపట్టిన కార్యక్రమంతో ఇంటింటికికీ త్రాగు నీరు అందించేందుకు గ్రామాలలో జల్ వితరణ సంచాలక్ లను నీటి పంపిణీ నిర్వాహకులు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజు జున్నూరు తెలియ చేశారు. శుక్రవారం నేషనల్ అకాడమీ అఫ్ కన్స్ట్రక్షన్- బొమ్మూరు కార్యాలయంలో జల్ వితరణ్ సంచాలక్ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా సంచాలకులు జున్నుర్ రాజు వివరాలూ తెలియ చేస్తూ, జల్ వితరణ్ సంచాలక్ లకు శిక్షణా కార్యక్రమంలో భాగంగా మేసన్, ప్లంబర్,ఎలక్ట్రీషియన్, పంప్ ఆపరేటర్లుగా బహుళ నైపుణ్యం వంతులుగా రూపొందెంచేందుకై శిక్షణ ఇవ్వనున్న తెలిపారు. శిక్షకులకు శిక్షణా కార్యక్రమాన్ని తూర్పుగోదావరి జిల్లా కేంద్రంగా, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, బొమ్మూరు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ శిక్షకుల శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ నాక్ సెంటర్ లలోనుండి 34 మంది ట్రైనర్లు గా పని చేస్తున్న వారి నేతృత్వం లో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షకులకు శిక్షణా కార్యక్రమం శనివారం తో ముగిసిందని వెల్లడించారు. త్వరలో వీరు క్షేత్ర స్థాయిలో పర్యటించి తిరిగి జల్ వితరణ సంచాలక్ గా ప్రతీ గ్రామం నుండి స్వయం సహాయక సంఘాలచే ఎంపికై చేసిన గ్రామీణ యువత కు శిక్షణ అందిస్తారని ఆయన తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మాస్టర్ జల్ వితరణ్ సంచాలక్ లు పాల్గొన్నారు.

## చిత్తడి నేలల దినోత్సవంలో పాల్గొన్న ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు కోరింగ అభయారణ్యంలో జరిగిన ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవంలో పాల్గొన్నట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం కోరింగ అభయారణ్యంలో జరిగింది. "చిత్తడి నేలలు మరియు మానవ సంక్షేమం" ధ్యేయంగా సాగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సబ్ డీఎఫ్ఓ శ్రీమతి అనూష మాట్లాడుతూ చిత్తడి నేలల్లో పెరిగే మానవాళికి మేలు చేసే మడ అడవులను సంరక్షించాలని అన్నారు. మంచినీటి చిత్తడి నేలలు, ఉప్పునీటి చిత్తడి నేలలు, ఉప్పునీటి కయ్యలు గురించి తెలిపారు. మడ అడవులు కాకినాడను ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షిస్తున్నాయని తెలిపారు.

విద్యార్థులు పర్యావరణహిత కార్యక్రమాలలో పాల్గొంటూ " ఆర్ ఆర్ ఆర్"(రెడ్యూస్,రియూస్, రీసైకిల్) మీద దృష్టి పెట్టాలని తెలిపారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ ఎస్ ఆర్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతికి హానిచేసే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. చిత్తడి నేలల సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. అనంతరం విద్యార్థులు కోరంగి అభయారణ్యంలో పర్యటించి మడ అడవులను వాటి వ్యత్యాసాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, దివాకర రావు, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు నాగార్జున, గౌతమ్ ప్రసాద్, బీట్ ఆఫీసర్స్ మహేష్, ధనుంజయ రావు, విద్యార్థులు పాల్గొన్నారు. చిత్తడి నేలల దినోత్సవ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి అభినందించారు.

## బిసి సంక్షేమ వసతి గృహం విద్యార్థులతో జిల్లా ఇన్చార్జి మంత్రి వేణుగోపాలకృష్ణ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ నాడు నేడు ద్వారా పాఠశాలలు ఆధునీకరణ, మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని విద్యార్థులు సద్వినియోగం జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర బిసి సంక్షేమ, సమాచార పౌర సంబంధాల, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి చెల్లు బోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం సాయంత్రం గణేష్ చౌక్ వద్ద ఉన్న బిసి సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర బిసి సంక్షేమ, సమాచార పౌర సంబంధాల, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి చెల్లు బోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మంత్రి వేణు గోపాల్ విద్యార్థులతో ముచ్చటించారు. రాష్ట్రంలో జగనన్న ముఖ్యమంత్రి గా విద్యార్థులకి ఉన్నత చదువులు తో పాటు , మంచి పోషక విలువలుతో కూడిన ఆహారం , జగనన్న విద్యా కానుక, అమ్మఒడి, వసతి దీవెన, విద్యా దీవెన, విదేశీ విద్యా వంటి పథకాలు అమలు చేస్తూ భరోసాగా నిలిచారని అన్నారు. నాడు నేడు కార్యక్రమము ద్వారా ప్రభుత్వ స్కూల్స్‌లో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు అందుబాటులో తీసుకుని రావడం జరిగిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ స్కూల్స్ అభివృద్ధి చేయడం తో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా పిల్లలకు అందించే మెనూ పరిశీలించి సూచనలు చెయ్యడమే కాకుండా, పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలు సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువు కుంటారని ఇంటిని మరిపించేలా నేడు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల నిర్వహణా ఉంటోందని అన్నారు.

## కోడూరు ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలి

**- సిపిఐఎంఎల్ జాతీయ కార్యదర్శి బుగత బంగారాజు**




**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** రౌతులపూడి మండలం కోడూరు పంచాయతీ శివారు గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి పేదలకు పంచాలని సిపిఐ ఎమ్ ల్ లిబషన్ పార్టీ జాతీయ అధ్యక్షులు బుగత బంగారు రాజు, జనార్ధన్ అన్నారు. రౌతులపూడిలో మార్కెట్ సెంటర్ నుంచి ఎంఆర్ఓ కార్యాలయము వరకు ర్యాలి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ జనార్ధన్ మాట్లాడుతూ సమగ్ర భూ సర్వే జరిపి సర్వే నెంబర్ 274/1 సాగు చేసుకున్న భూములను కోడూరు పారుపాక ఎస్ అగ్రహారం పి సోమవారం గ్రామాల సాగుదారుల పేర్లు అడంగల్ లోని సాగు యొక్క కాలంలో నమోదు చేయాలని సిపిఎంఎల్ లిబరేషన్ డిమాండ్ చేసింది. జనవరి 29 న మేము తాసిల్దార్ కి విజ్ఞప్త మేరకు ఫిబ్రవరి1న ఇద్దరు సర్వేయర్లును పంపించి ఉన్నారు. సర్వేకు వచ్చిన ఇద్దరూ మొత్తం భూమిలో ఉన్న సాగుదారులకి నమోదు చేయుట కోసం సుమారు పది మంది సర్వేయర్లు కావాలని చెప్పారు. ఈ విషయంపై అన్ని పోరాట గ్రామాలు ప్రజలు ముందుగా రౌతులపూడి సెంటర్ నుంచి ర్యాలీగా వచ్చి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేసి,తాసిల్దారు వారికి సమస్యను వివరించాము. దీంతో తాసిల్దార్ మరల ఈనెల 8వ తేదీన గురువారం సర్వే జరిపి సాగుదారులకు పేర్లు సాగులో ఉన్నాయో,లేదా అని పరిశీలించి తదుపరి నమోదు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మానుకొండ లచ్చుబాబు,జిల్లా కమిటీ సభ్యుడు సామిరెడ్డి నారాయణమూర్తి,పేరూరు లక్ష్మి, గ్రామంలో నాయకులు ఆవాల అప్పలరాజు గుంటముక్క అప్పారావు, మాధవరావు, చితుమూరి వెంకటస్వామి,చీరంసెట్టి చిట్టెమ్మ, పూసల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సంసిద్ధం కండి -నల్లమిల్లి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** రామన్న ఎన్నికల్లో సమన్వాయ కమిటీ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలని, రానున్న ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సమన్వాయ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. రామవరంలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రానున్న 70-75 రోజులలో ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని, ఐదు రోజులలో ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని,అదే విధంగా "మహాశక్తి" కార్యక్రమం మిగిలిన గ్రామాలు పూర్తి చేయాలని, "భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమం కూడా బూత్ ల వారీగా పూర్తి చేయాలని రామకృష్ణారెడ్డి అన్నారు. ఎన్నికల షెడ్యూల్ సమీపిస్తున్న నేపథ్యంలో అనపర్తి నియోజకవర్గంలో ఏ విధంగా ఎన్నికలు ప్రచారం చేయాలి.ఓటర్లు ముందుకు ఏ విధంగా వెళ్ళాలి అనేది ఒక ప్రణాళిక సిద్ధం చేసుకున్న పని చేయాలని అన్నారు. తెలుగుదేశం - జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకువెళ్ళాలని ప్రతి ఒక్క ఓటర్ను కలుసుకోవాలని సమన్వయ కమిటీని కోరడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఇస్తున్న కార్యక్రమాలు చేయడమే కాకుండా నియోజకవర్గంలో ఇక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ముందుకు వెళ్ళడం జరుగుతుంది. అదే విధంగా ఇటీవల కాలంలో జగన్మోహన్ రెడ్డి స్వయంగా తిరుపతిలో ఎడ్యుకేషన్ సమిట్ లో ఓటమిని అంగీకరించడం జరిగిందని మరి నాలుగైదు రోజుల క్రితం సూర్యనారాయణ రెడ్డి వారి కుటుంబ సభ్యులు సమావేశమైనప్పుడు కూడా అనుకోకుండా వాళ్ళు ఓటమిని అంగీకరించడం అందరి కష్టంతో ఈవేళ శాసనసభ్యుడు అయి, ఈవేళ మీ అందరిని తన స్వప్రయోజనాల కోసం వాడుకుని నియోజకవర్గంలో 500 కోట్లు సంపాదించుకుని రేపు తను సౌఖ్య%శీ%గా ఉండాలి తను ఏ విధమైన ఇబ్బందులు ఎదురుకోకూడదు అనే ఉద్దేశంతో రేపు తెలుగుదేశం గెలిస్తే తెలుగుదేశంలోకి వెళ్లిపోవడానికి మార్గం సుముఖం చేసుకుంటున్నట్లు మాట్లాడటం ఎంత వరకు సమంజసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు దత్తుడు శ్రీను,సత్తిబాబు, కృష్ణ, వేణుగోపాలరెడ్డి,తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు,రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గంగాధర్ చౌదరి,తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి తదతరులు పాల్గోన్నారు.